# ఏకాంకిక: మరో గిరీశం

'వజ్రపాణి'

## 1

[డిప్యూటీగారి భవనంలో డ్రాయింగ్ హాల్. నగిన పరదాలతో అలంకృతమై వుంటుంది. ఒక టేబిల్ కు ఎదురెదురుగా కమలా, విమలా కుర్చీలమీద కూర్చుని వుంటారు—ఆత్రుతగా.]

క: (చేతి గడియారం వైపు చూచి) అప్పుడే తొమ్మిదయింది. బావ మరో అరగంటలో వస్తాడు.

వి: (తన చేతిగడియారం కూడా చూస్తూ నవ్వి) నీ వాచీ కుంటిగాడిద మల్లే నడుస్తోంది. నా వాచీ చూడు! రైల్వే టైం. అప్పుడే తొమ్మిదీ పది అయింది. బావ మరో యిరవై నిమిషాలకే వస్తాడు.

క: నాది ఆలిండియా రేడియో టైం. ముష్టి రైల్వే టైం కాదు. ఇప్పుడు సరిగ్గా తొమ్మిదీ ఒకటైంది.

వి: అదిగో, అప్పుడే అబద్ధాలు! నిన్ను తగలెట్టినా నీ బుద్ధిపోదు. ఇప్పుడే కదూ తొమ్మిదయిందన్నావ్! ఇంతలోనే తొమ్మిదీ ఒకటని దబాయిస్తున్నావేం?

క: నీ తెలివి అంతేలే! మరి మనం మాట్లాడేలోపున ఓ నిమిషం కాలేదూ?...


1955 లో మీ అదృష్టము



ఏ పుష్పం పేరైనా తెలుపుతూ, మీ పేరు అడ్రెసు వ్రాసి మాకు ఒక పోస్టు కార్డు పంపితే మీకు రు. 1/4, లకు జాతకం పంపగలము. రాబోవు 12 నెలల ఫలితములు అనగా, వ్యాపారంలో లాభనష్టములు, సర్వీసు ప్రమోషన్, ట్రాన్స్ఫరు, జననం, వివాహం, సుఖము, జబ్బులు మున్నగు వివరాలు పంపుదుము. మీ గ్రహములకు సూచనలు గూడ ఇవ్వబడును.

SHREE SWAMI SATNARAIN
JYOTIH ASHRAM (A.P.W.)
HOSHIARPUR (Pb.)


**పాత్రలు:**

కామశాస్త్రి:
60 ఏళ్లు, రిటైర్డ్ డిప్యూటీ

కమల:
20 ఏళ్లు, శాస్త్రి పెద్ద కూతురు

విమల:
18 ఏళ్లు, శాస్త్రి రెండవ కూతురు

అచ్చి:
40 ఏళ్లు, దాసి

వేణు:
28 ఏళ్లు, కొత్త బాడిసరు, శాస్త్రి మేనల్లుడు

★

ఓ! అదీ సంగతి! నీ గడియారం ఇలా వైనాల్లు గంటలూ ఒకే టైం చూపుతుంది కాబోలు!

వి: తుస్! తుస్! నాది ఫేవర్ల్యూబా సెవెన్టీన్ జ్యూయల్స్! సెకండ్లతో సహా కరెక్టు టైం చూపుతుంది.

క: నాది హామిల్టన్ సెవెన్టీన్ జ్యూయల్స్! అరసెకండ్లతో సహా ఏక్యురేట్ టైం చూపుతుంది.

వి: (హిహ్హిహ్హీ అని ఊపిరి తిరక్కుండా నవ్వుతుంది.)

క: ఎందుకే అంత నవ్వు! అంతా ఇప్పుడే అయిపోతే, ఆ తర్వాత ఏడవాల్సి వస్తుంది. కొంచెం దాచుకో!

వి: (ఇంకా అధికంగా నవ్వుతుంది.)

క: ఏమిటే! దెయ్యంలా అట్లా నవ్వుతావేం? ఛీ!

వి: (నవ్వు తగ్గించి) మరే, మరే, బావేం—నీ ముడికన్ను చూచి (వెటకారంగా) నిన్ను ప్రేమిస్తాడూ!

క: లేదు లేదు! నీ ఎడమకాలు చూచాడంటే మాత్రం, ఓహో! నిన్నే వలుస్తాడూ!

వి: తెలివి! దీన్నే చావు తెలివంటారు! చూచీ చూడటంలో మనిషికి కనిపించే దేమిటి? కాలా? కన్నా?

క: చచ్చు తెలివి! పుచ్చు తెలివి! నడిచే నడవటంలో మనిషికి కనిపించే దేమిటి? కన్నా? కాలా?

వి: మాటలు తిన్నగా రానీ! మహా బి.ఏ. ప్యాసై పోయావని చెప్పి మిడిసిపడకు.

క: లేకపోతే, నీలాంటి ముష్టి ఇంటర్ మీడియేట్ ననుకుంటున్నావేం?

వి: తెగిన బి.ఏ. తెలివి తేటలంటూ లేక పోయాక ఎంత చదివితే ఏం లాభం? హోటల్ సర్వర్లెందరో అమాంతంగా ఎం.ఏ.లు పాసై ఊరుకుంటున్నారు!

క: ఔనౌను! నక్కా (ద్రాక్ష పళ్ళ) సామెత వుండనే వుంది.

వి: నువ్వు మాటలు తిన్నగా రానీ! నక్కా, కుక్కా అంటే ఊరుకునేది లేదు.

క: ఊరుకోకపోతే ఊరబెట్టుకో! ఉన్నమాటంటే ఉలుకెక్కువ.

వి: నాన్నరానీ! నాన్నతో చెప్పి నీ భరతం పట్టిస్తా!

క: చెప్పుకో! చెప్పుకో! చెప్పుదెబ్బలు కొనుక్కో! మామిడాకు తెచ్చుకో! మంత్రిస్తా!

వి: బావ నిన్నే పెళ్లాడబోతున్నాడని చెప్పి మహా ఇదై పోతున్నావు కదూ! దురాశ దుఃఖానికి చేటు.

క: దురాశ నీకే! నాకు కాదు! నేను నీకంటే పెద్దదాన్ని కనక ముందు నా పెళ్లి జరిగి తీరాలి!

వి: ముష్టి పెద్దరికం! రండికేడ్ద! బావ లండన్ నుండి నాకు లక్ష ప్రేమలేఖలు వ్రాశాడు. నేను మల్లీశ్వరిని; బావ నాగరాజు.

క: కోయ్! బావ నాకు శతకోటి ప్రేమలేఖలు రాశాడు. నేను లైలా; బావ మజ్నూ.

వి: కట్టిపెట్టు నీ ముష్టి కవిత్వాన్ని. బావ నా సంగీతమంటే పడి ఛస్తాడు.

క: చెత్త సంగీతం! అడుక్కు తినటానికి పనికొస్తుంది. బావ నా సాహిత్యమంటే చెవి కోసుకుంటాడు.

వి: 'సంగీతమపి సాహిత్యం' అన్నారు. సంగీతానికే ప్రిఫరెన్సు!

క: 'సాహిత్యమపి సంగీతం' అనే మొదట్లో వుండేది. నీలాంటి గానగార్దభాలెవరో దాన్ని 'సంగీతమపి సాహిత్యం' అని వాళ్లకనుకూలంగా దిద్దారు.

వి: నువ్వనగానే సరా ఏమిటి? సంగీత సాహిత్యాలంటారు కాని సాహిత్య సంగీతాలనరు.

క: సాహిత్య సంగీతాలన్నా ఘనవాలేదు. నన్నయ్య అంతటివాడు యతిస్థానం చెడుతుందని చెప్పి 'యుజనస్వాధ్యాయ హవ్య కవ్యము'లను 'యజనస్వాధ్యాయ కవ్య హవ్య'ములుగా ప్రయోగించాడు. 'త్రైయా కరిణాః పిశాచాః ప్రయోగ మంత్రేణ నివారణీయాః' అని లోకోక్తి నీకేం తెలుసు? అస్తమానూ నువ్వి 'సరిగమ' లతో కుస్తీపట్లు పడుతూంటావ్!

వి: నీ 'ధిరనభధిరవ'లు కంటె నా 'సరిగమ'లు లక్ష రెట్లు గొప్పవి. 'సంగీతానికి పరవశులు కానివాళ్లు ఖూనీ చేయటానికి కూడా భయపడరు' అన్నాడు షేక్స్పియర్. 'శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తి గానరసం ఫణీ' అన్నారు పెద్దలు.

క: బావ వస్తున్నాడు. అంతేకాని—పందికాడు. నా కవిత్వం విని సంతోషించక పోవటానికి.

వి: బావ పండితుడు. ఇంగ్లండు నుంచి బారిష్టరు పరీక్ష యిచ్చి వస్తున్నాడు. బావ దున్నపోతు కాడు. నా సంగీతానికి పరవశుడు కాక పోవటానికి.

క: నీలాంటి ఎందు నక్కను బావ పెళ్లాడడు. బావ నక్క కాదు నా సౌందర్యం కాదనడానికి.

వి: నీలాంటి ఏనుగు గున్నను పెళ్లాడు తాడేం? బావ పందికొక్కు కాదు నాలాంటి అకిస్తానను కాదనడానికి.

క: బావ రానీ చెబుతా! నువ్వు బావను దున్నపోతనీ, నక్కనీ అన్నావని.

వి: చెప్పవే! నేనూ చెబుతా—నువ్వు బావను పందనీ, నక్కనీ అన్నావని.

క: ఛీ! నీతో మాట్లాడితేనే పాపం! నువ్వు మనిషివి కావు.

వి: ఛీ! నీముఖం చూస్తేనే పాపం! నువ్వు కొండముచ్చువి. (అచ్చి ప్రవేశిస్తుంది.)

క: ఒసేవ్, అచ్చీ! కాస్త బయటకు పోయి బావ వస్తున్నాడేమో చూడు మోటారులో.

వి: అవునేవ్. త్వరగా వెళ్లు! అమ్మగారికి విరహతాపం ఎక్కువై పోతోంది.

క: నోరుమూయ్! మిరపకాయ తిన్న కాకిలా అల్లే వాగక!

వి: నీ కొడికన్ను—అదే—ఆ మెల్లకన్ను (నవ్వు)

క: నీ ఎడమ కాలు—అదే—ఆ కుంటి కాలు (నవ్వు)

వి. పెద్ద దానివని ఊరుకుంటున్న కొద్దీ హద్దుమీరి వ్యవహరిస్తున్నావ్! జాగ్రత్త! చెంప ఛెళ్లుమనిపిస్తా!

క: చిన్న దానివని ఉపేక్షించిన కొద్దీ మితిమీరి వ్యవహరిస్తున్నావ్! ఖబడ్దార్! గూబ 'గుయ్య్' మనిపిస్తాను.

వి: కానుకో నా ప్రతాపం!

[కమలా విమలా కేశాకేశి, ముష్టాముష్టి పోట్లాడుతుంటారు.]

అ: వద్దకోండమ్మా! అప్పా ని కొట్లాడుకుంటారా? ఎవరినైనా పిల్చుకొస్తా (విసదీయ పోతుంది.)

క: నువ్వెందుకొచ్చావే అచ్చీ! ఇవ్వాళ దీని భరతం పడతా!

వి: నన్ను వదలవే అచ్చీ! ఇవ్వాళ దీని అంతు తేలుస్తా! [కామశాస్త్రి ప్రవేశిస్తాడు.]

కా: అమ్మాయిలూ! ఏమిటీ రభస! కమలా! చిన్నదానికి లేకపోతే అదేపోయింది, పెద్దదానివి కదా! నీకన్నా కాస్త బుద్ధి జ్ఞానమూ వుండొద్దా! ఛీ! (కమలా, విమలా పోట్లాట ఆపి, అలసిపోయి కుర్చీలలో కూర్చుని రొప్పుతుంటారు)

క: దేనికన్నా హద్దూ పద్దూ వుండాలి! అది నా ప్రవర్తిస్తే నేను వూరుకునేది లేదు నాన్నా!



వి: ఎంత సంగసానివే! (వెటకారం చేస్తూ) "ఊరుకో నేను లేను నాన్నా!" అని ఊదరపెట్టునో!

క: చూశావా, నాన్నా! ఎంత బండగా తిరుగుతోందో! ఈ సారి నా ప్రసక్తి తెస్తే దీని కుడి కాలుకు కూడా ఎడమ కాలుకు పట్టిన దశే పడుతుంది.

వి: అప్పుడు నీ ఎడమ కన్నుకు కూడా ఆ కుడికన్నుకు పట్టిన దశే పడుతుంది.

శా: ఉష్ ఉష్! తక్కువ రకాల వాళ్లలా మీలో మీకే తగువులేమిటి?

క: అది కాదు నాన్నా!—

వి: ఏది కాదు? నాన్నా! అక్కయ్య అందరిలోనూ అందరికన్నా సౌందర్యవతిట! తన మెల్లకన్ను కూడా సౌందర్య చిహ్నమేనట!

క: ఔను నాన్నా! దీని కుంటి కాలు కూడా సౌందర్య లక్షణమే అయినప్పుడు నా మెల్లకన్ను ఎందుకు కాకూడదు?

శా: బాగుంది! బాగుంది! అక్కచెల్లెళ్లు కదా! మీలో మీరే ఇట్లా దెబ్బలు కయ్యాలకు కాళ్లు దువ్వితే, పరాయివాళ్లు నవ్వరూ! ఎంత అందం వారిది. ఇదేం ఒకరు కోరి తెచ్చుకున్నదా? ఆ భగవంతుడు ఎలా పుట్టిస్తే అలా పుడతాం.

అ: మా బాగా అన్నావ్, మా రాజా! దిక్కుమాలిన నా మొగుడు నాను ఎర్రంగా, బుర్రంగా వుండనని చెప్పి ఆ ఎల్లితో లేచిపోనాడు! నాకూ నా పిల్లలకూ దారేటి?

శా: మళ్ళీ నీ సోది మొదలెట్టావూ? రామాయణంలో పిడకల వేట! ఫో! అవతలకు (అచ్చి వెళిపోతుంది.) వెళ్ళండి! త్వరగా బట్టలు మార్చుకు రండి! బావ వస్తున్నాడా? రాక రాక రెండేళ్ళకు లండన్ నుండి వస్తున్నాడా? ఇట్లా మిమ్మల్ని మాస్తే ఏమనుకుంటాడూ? (కమలా, విమలా వెళ్ళిపోతారు) పిచ్చి పిల్లలు! ఎట్లా బ్రతుకుతారో? (అచ్చి ప్రవేశిస్తుంది.)

అ: ఎవరో దొరగారు వచ్చారండి! 'బయట వుండవయ్యా! మా చెడ్డలోపల్లోపలకొచ్చేస్తున్నావేటి? అయ్యగోరితో శెప్తాత్తా ముందు!' అని నానెంత శెప్పినా యినకుంటా లోపలకొచ్చేత్తన్నారండి!

శా: ఎవరే ఆ దొర? ఊరూ పేరూ లేదూ? సరే, నువ్వు పోయి నీ పని మాసుకో! (అచ్చి నిష్క్రమిస్తుంది. ఓ నిమిషం నిశ్శబ్దం. వేణు ప్రవేశిస్తాడు పాశ్చాత్య వేషంలో.)

వే: హల్లో మామయ్యా! (శాస్త్రికి షేక్‌హాండ్ యిచ్చి, హాట్ తీసి ఓ కుర్చీలో కూలబడును.)

శా: నువ్వేమిట్రా వేణూ! స్టేషన్‌కు మోటర్ పంపానే!

వేణు: ఎస్! ఎవరూ రాలేదే? ఆ డ్రైవర్ వెధవ ఎక్కడికో ఊడాయించి వుంటాడు. వాణ్ణి ఫైర్ చెయ్యాలి!

శా: ఊఁ! ఇంతకీ నువ్వు క్షేమంగానే వున్నావా? ప్రయాణం ఎట్లా వుంది ఓడలో?

వే: ఏమి క్షేమం మామయ్యా! ఈ ఫోర్ ఇయర్సూ ఇంగ్లండ్‌లో వుండటమంటే నరకంలో వున్నట్టే! అబ్బబ్బబ్బ! బట్టలూ, బోర్డూ, తిండీ, ఆఖరుకు బూట్లూ—అన్నీ వేరే! ఎంత త్వరగా ఇండియాకు రిటర్న్ అవుదామా అని ఒకటే తపించిపోయానంటే నమ్ము!

శా: చెప్పు, అందుకే అలా చిక్కిపోయావ్? (అచ్చీ! అచ్చీ! అని కేకలు వేస్తాడు. అచ్చి ప్రవేశిస్తుంది.) బావ వచ్చాడని చెప్పి కమలనూ, విమలనూ త్వరగా రమ్మను! (అచ్చి నిష్క్రమిస్తుంది.)

వే: ఎవరీ దద్దమ్మ? నేను లోపలకు వస్తోంటే 'అయ్యగోరితో చెప్పి వస్తానుండవయ్యా!' అని నన్ను బయటనే నిలిపేసిందే? ఎంత డేరింగ్ నేచరూ?

శా: అది దాసీదిలే! దాని స్వభావమే అంత! కమలా, విమలా నీ కోసం ఎదురు చూస్తున్నారోయ్! ఆడపిల్లలు! (గద్గద స్వరంతో) వాళ్ళ తల్లే బ్రతికివుంటే ఎంత సంతోషించి వుండేదో?... దానికా అదృష్టం లేదు. మహాలక్ష్మిలా వచ్చి, మహాలక్ష్మిలా పోయింది...ఆ! కమల నిజంగా గ్రాడ్యుయేట్ పట్టా తీసుకుంది. విమల అభ్యుదయ భావాలు కల వ్యక్తి. ఇంటర్మీడియెట్ ప్యాస్ చేసి 'ఆడదానికి యీపాటి చదువు చాలులే!' అని ముందు చదువు మానుకుంది. (కమలా, విమలా 'టిప్ టాప్'గా అలంకరించుకొని వస్తారు. ఇద్దరి చేతుల్లోనూ ఫ్యాన్సీ హాండ్ బ్యాగ్ లుంటాయి.)

వే: (లేచి) హల్లో! కమలా! ఎలా ఉన్నావు? నువ్వు బి. ఏ. ప్యాసైనందుకు నా కంగ్రాచ్యులేషన్స్! (షేక్ హాండిస్తాడు విమల ముఖం చిట్లించుకుంటుంది. వేణు అది గమనించి) హల్లో! విమలా! నీ అభ్యుదయ భావాలు గురించి యిప్పుడే విన్నా! నాకు తెలుసు! నీవు సంస్కృతి కల్గిన ఆధునిక యువతివి. అలా వున్నావేం? నా మీద కోపమా? (విమల నవ్వి, వేణుకు షేక్ హాండ్ యిచ్చి, థాంక్స్ అంటుంది. అందరూ కుర్చీలలో కూర్చుంటారు.)

శా: మాట్లాడరేమర్రా ఎవరూనూ? ఇన్నాళ్ళకు 'బావా! బావా!' అని కలవరించి, తీరా అతగాడు వచ్చేసరికి నువ్వొకట్లా, నువ్వొకట్లా ముఖాలు తిప్పుకుంటారేం?

క: పో, నాన్నా! నాకు సిగ్గేస్తోంది!

వే: సిగ్గెందుకూ? నేనేం పరాయి వాణ్ణా! పుట్టుకతోనే నేను నీ బావను!

వి: అవును, సిగ్గెందుకూ? బావ దగ్గర నాకు సిగ్గులేదు? సిగ్గులేక పోయినప్పటికీ, సిగ్గు వున్నట్టు నటించడం నాకు చేతకాదు.

వే: బ్రేవో! బ్రేవో! ఆ ఫారినర్స్ కూడా నీ దగ్గర ట్యూషన్స్ చెప్పుకోవాలి!

క: (విమలతో) పోనీను! సిగ్గు అనేది నీలో వుంటేకదా దాన్ని వదిలిపెట్టేందుకు? 'స్త్రీభూషణం భూషితానని' అన్నాడు వెనకటికో కవి! ఆడదానికి సిగ్గే అలంకారం!

వే: ఓ, యెస్! నేను నీతో ఏకీభవిస్తున్నా! ఎంతో అభ్యుదయజాతిలో పుట్టామని గర్వించే కొందరు ఇంగ్లీషు స్త్రీలుకూడా పురుషులముందు సిగ్గుపడుతుంటారు. కమల చెప్పినట్టు 'సిగ్గు' అనేది స్త్రీలకు ఓ అలంకారం (విమల ముఖం ముడుచుకుంటుంది. అది గమనించి) అలా అని చెప్పి విమల వాదాన్ని కూడా కొట్టిపారవెయ్యటానికి వీల్లేదు. సిగ్గు లేక పోయినప్పటికీ, ఎవరో ఏమిటో అనుకుంటారని చెప్పి, సిగ్గు నటించడం మంచిది కాదు. కమల అలా నటించదు, కమల కవి.

శా: కవి అనకూడదు. కవి అంటే మగాడు. కవిత్వం చెప్పే స్త్రీలను కవయిత్రి అంటారు.

వే: ఓహో! అంతేనటా! నా వల్ల కాదు.

శా: పోనీ, రచయిత్రి అన్నా యిబ్బంది లేదు.

వే: ఓహో! తెలుగులో అన్నీ సంస్కృతపు మాటలే! "తెలుగు ఈజ్ ది ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అని ఎవరన్నాడో కాని, వాడు నిజ్జ దద్దమ్మై వుండాలి! కవి—కవయిత్రి, గవయిత్రి—గవయ్యిత్రి. ఈ 'త్రి'లు చాలా అసహ్యంగా వున్నాయి. ఇంగ్లీషులో చూడండి! ఆథర్ పోయెట్ రైటర్ అని స్త్రీకీ, పురుషునికీ ఒకే టైటిల్ యిచ్చేస్తారు.

క: ఇది ఇంగ్లండు కాదు. ఇండియా! వశిష్ఠుడూ, విశ్వామిత్రుడూ తపస్సులు చేసిన కర్మభూమి. ఆర్యావర్తం. అక్కడి భాషా, ఆచార వ్యవహారాలూ వేరూ—ఇక్కడివి వేరూను. పిడుక్కూ, బియ్యానికీ ఒకే మంత్రం పనికిరాదు.

వి: మంత్రం అంటే జ్ఞప్తి కొచ్చింది. నువ్వు ఇంగ్లండులో సంధ్యావందనం చేసేవాడివా, బావా!

జే: ఊహూ! మరిచిపోయా! మళ్ళీ చేర్చుకోవాలి! కాని, ఇంటిపేరు మాత్రం తెం పెయ్యలేను!

శా: ఎబ్బే! అనిం కా లావెక్కాల్సి వున్నప్పుడు ఇప్పుడప్పుడే తెంచ స్తే ఎలా? (కమలా, విమలా సిగ్గుతో తలలు దించు కుంటారు.)

జే: థాంక్స్ మామయ్యా! 'ఫిజికల్' గా నువ్వు ముసలాడివే ఐనప్పటికీ, 'మెంటల్' గా నువ్వింకా బిడ్డాడివే!

క: కుర్రాడు అన్నమాట కలువు గా వుంది. యువకుడు అంటే బాగుంటుంది.

వి: అక్కా! నువ్వు కవి సామ్రాజ్ఞివని తెలుసుంతా ఒప్పుకుంటున్నాం! అ స్తమానూ ధ్వనీ, రీతీ అని నువ్వు ల్సి పిచ్చెక్కిస్తున్నావ్! నీదు పుణ్యముంటుంది. వినలేక చస్తున్నాం!

క: మరి నువ్వో? స్వరమూ, రాగమూ, పల్లవీ అంటుంటా వేం? ఛీ! ఈర్ష్య మనిక రాదు.

జే: గుడ్ లక్! లాటరీ కానివ్వండి! కా నివ్వండి!

శా: తెగువు చేర్చింది తెవాపా చూడా ఉనుకుంటున్నా కలే వుంది. లేవరా చన్, బారిష్టరూ! స్నానపానాలు అక్కర లేదా యేం?

## 2-వ రంగం

[రెండవ రోజు. అదే గదిలో జేమ్సూ, కమలా కుర్చీలలో కూర్చుని వుంటారు.]

క: నువ్వు బారిసర్ పరీక్ష ప్యాసైన వాడివి నీకు ఏం కనిపిస్తాయా?

జే: షీర్ ఒన్ సెల్ఫ్! బారిష్టరులు మను ష్యులు కారని నీ వుద్దేశమా?

క: అనికాదు నే చెప్పేది. నువ్వే జడ్జివో అవుతావు. ఏ కలెక్టర్ కూతురినో పెళ్ళాడి—

జే: నో! నో! నో! ఏ రిటైర్డ్ డిప్యూటీ గారి ప్రథమ కూతురినో పెళ్ళాడి—

క: ప్రథమ కూతురు అనకూడదు. అది దుష్టసమాసం. ప్రథమ కుమారి అనాలి.

జే: ఇరవై నాలు గంటలూ దుష్టసమా సాలూ, సంధి దోషాలూనా?

క: అదిగో! అప్పుడే కోపం వచ్చేసి నట్లుంది. కాబోయే జడ్జిగారికి. వ్యాకరణ దోషాలంటే నాకు మహా చెడ్డ వళ్ళుమంట. ఏవా, ఇంగ్లండు నుండి వచ్చిన మనిషికి తెలుగు వ్యాకరణం చెప్పడ మేమిటిలే! ఇక మీదట నోరు మూసుకు కూర్చుంటాను (నోరు రెండు చేతుల్తోనూ మూసుకుంటుంది. జేమ్సు నవ్వుతాడు. కమల కూడా నవ్వుతుంది.)

జే: నేను ఇంగ్లండూ, ప్రాన్సూ గాలించి వదిలి పెట్టాను కాని నీలాంటి అందకత్తెను ఎక్కడా చూడలేదు. నువ్వు నా మరదలు వైనందుకు నేను చాలా గర్విస్తున్నా!

క: అదివ్వి చెప్పింది: నిన్న సాయంత్రం పార్కులో విమలను కూడా యిలాగే పొగి డావట!

జే: విమలనా? ఛా! ఆ సంగతిదాన్ని చూస్తేనే నాకు వాంతి వస్తుంది. విమల నీ కాలి చిటికెన వేలి గోటికి కూడా పనికిరాదు.

క: బాగా అన్నావులే! అదంటుంది— నాది మెల్లకన్నట!

జే: ఆ బ్రూటత్తో ఏమిటి పోలిక? ఆది మెల కాదు. అదృష్టవంతులకు అటాగే మెల్లకళ్ళుంటాయి. ఎంతో అభ్యుదయాజాతిలో పుట్టిన యింగ్లీషువాళ్ళు కూడా 'మెల్ల కళ్ళు అదృష్టానికి పునాది రాళ్ళు' అంటారు. ఐనా, నీ బ్యూటీకి లోటులేదు!

క: నువ్వు, ఊహూ, నువ్వు ఊరికే ఉబ్బ చేస్తున్నావ్, దొంగవు!

జే: యస్! నేను దొంగను! నిన్నూ, నీ అందమైన కళ్ళనూ నీ మనస్సునూ దొంగిలిస్తా! జాగ్రత్త!

క: పో బావా! సిగ్గేస్తోంది!

జే: యస్! సిగ్గు! సిగ్గు! అదే బ్యూటీ ఫుల్ వర్డ్! సిగ్గుతో వున్న ఆడాళ్ళ ముఖాలు మరింత అందంగా కనిపిస్తాయి. అందులో నీ ముఖం సంగతి వేరే చెప్పాలా?

క: నిన్న విమల అందు—నీ స్వప్నదేశ ఆడాళ్ళంటే నీకు మహాచెడ్డ అసహ్యమని చెప్పావే!

జే: (నవ్వి) ఓ! అదా! అలా నటిం చాను—అసలు వనరంగా ఒకళ్ళ మనస్సు నొప్పింప టం ఎందుకూ?

క: అంతేలే! దానికి మహాచెడ్డ గర్వంగా వుంది.

జే: ఎందుకూ? చెప్పూ? భయపడకు! అసలు—ఏమైందేమిటి?

క: నువ్వు దాన్ని— నువ్వు పెళ్ళాడు తావని.

జే: షీర్ ఇన్ సల్ట్! ఈస్టర్ లిలియమ్స్ను తలదన్నే అందకత్తెవు నువ్వుండగా—అ సింటిదాన్నా నేను పెళ్ళాడేది? ఛా!

క: నువ్వు నన్ను నిజంగా ప్రేమిస్తు న్నావా, బావా?

జే: ఇంకా అడిగావా? నా మనస్సులో, నా మాటల్లో, నా ప్రతి అణువులోనూ నువ్వే! కమల! కమల! కమలా మై గాడెస్! కమలా మై హానీ! అని రిందే తపన్ను చేశా నంటే నమ్ము! అసలు నేను పుట్టిందే నీకోసం!

క: పో బావా! మగాళ్ళంతా ఇంతే! పెండ్లిట్లో ఇట్లాగే మాటాడుతారు. ఆ తర్వాత—

జే: నేనూ అట్లాంటి 'బ్రూట్' నే అను కుంటున్నావా? నేను చస్తాను కమలా! నా కమలా! నన్ను నమ్ము! షేక్స్పియర్ చెప్పి నట్లు నీ పొవురంపు కళ్ళు దేవతలను సమోహిము మ్ముగ్ధులను చేయగలవు! (కమలను సమీ పిస్తాడు.)

క: దూరంగా వుండు. ఏదీ నన్ను పెళ్ళాడు తానని ప్రమాణం చెయ్యి! (చెయ్యి చాపు తుంది.)

జే: (కమల చెయ్యి పట్టుకొని) భగవం తుని సాక్షిగా నిన్నే పెళ్ళాడు తాను. అయిందా? ఆహా! ఎంత అందంగా, మృదు వుగా వుంది నీ చిన్ని చెయ్యి!

[విమల ప్రవేశం.]

వి: ఓ! నాయకా నాయకలు రవిక త్తెర మహా తీర ప్రణయఘట్టంలో వున్నట్లున్నారే. ఓ. ప్రణయగీతి పాడేదా? (పాడుతూ) "పయినమయే ప్రియతమా! నను మరచి పోకుమా...." (జేమ్సూ, కమలా భయంతో వణికిపోతారు.)

జే: ఓ విమలా! విమలా! మై హానీ కమిన్! కమిన్!

వి: షటప్! (జేమ్సు నిర్ఘాంతపోతాడు. కమలకు కోపం వస్తుంది.)

క: జాగ్రత్తగా మాటాడు! బావను 'షటప్' అనే అధికారం నీకెవరిచ్చారు?

వి: భగవంతుడు!

జే: ఇదేమిటి విమలా? నువ్వేం అంటు న్నావో నాకేమీ అర్థం కావటం లేదు.

వి: నటించకు నీ కథంతా తెలిసిపోయింది. నువ్వేదో చదువుకున్నావనీ, బావవనీ నమ్మి నందుకు గొప్ప పని చేశావ్! నువ్వు మనిషివా!

జే: నేనా?

వి: నువ్వే! బారిష్టర్ వేణుగోపాలరావు వైన నువ్వు ఏం? అలా చూస్తున్నావ్—నా మీద పరువు నష్టం దావా వెయ్యాలని అలో చిస్తున్నావా? మేరీ విన్సెంట్ హైలాండర్ కుమారిని అప్పుడే మర్చిపోయా వేమిటి?

జే: మేరీ హైలాండర్ ఎవరు? నీకు మతి కాని చలించలేదు కదా?

వి: మతి భ్రమణ నాకు కాదు! నీకు! అక్కయ్యా, నీకు కూడాను! నువ్వు గుడ్డిగా ఇతన్ని నమ్ముతావు కాని నేను నమ్మలేదే? ఈ మన బావ గారు. లండన్లో పళ్ళ వ్యాపారం చేస్తూన్న మిస్ మేరీ విన్సెంట్ హైలాండర్ అనే కన్యను—అందాల భరిణను—ప్రేమిం చారు. జోనా! బారిష్టరుగారూ!

జే: (పిచ్చిగా నవ్వి) భలే! కట్టు కథ కల్పించినప్పటికీ కథలో మాంచి మెరుపు కుదిరింది. ఆగకు విమలా! గో ఆన్! గో ఆన్!

వి: నా 'గో ఆన్' సంగతి అలా వుంచి ముందు నువ్వు గెలిచావే! ఇంకా నీ నటన

(మిగతా 64 వ పేజీలో)

సమయంలో మా వాడు గదా—యువకుడు గదా! ద్వాజ్యం చేయకుండా ఎల్లా వుండి పోగలిగాడా అని. చివరకు అతనే దుఃఖ పడటమేమిటో? అవును... అదే కారణం అయి వుంటుంది... అంతటి ఆవేశంలో వున్నప్పుడు పిడుగులా వచ్చిన నా త్యాగశీలాన్ని అతను తట్టుకో లేక పోయ్యాడు. అంతను మించి ప్రవర్తించడానికి అతని సౌశీల్యం అడ్డు వచ్చింది. అతని మంచితనం అడ్డువచ్చింది. నా అయిష్టత అడ్డు వచ్చింది. అన్నిటినీ, నాగరికత అడ్డువచ్చింది. అందువల్లనే, నేను కారణంగానే వెళ్ళి దూరంగా కూర్చున్నాడు. అంతటి ఆవేశాన్ని ఒక్క మాటు — అన్ని విషయాలు అడ్డువచ్చినమీదట— అణచుకోవడానికి అతనికి దుఃఖ మేదో పొంగివచ్చినట్టుంది. అంతే అయి వుండాలి. ఏ మైనా నా అతను మంచి వాడనే చెప్పాలి. అనుకొన్నది నాళ్ళ. “నిజంగా ఆ సంఘటన నా జీవితానికి కళంకమే అవుతుందా? ఎల్లా అవుతుందీ! ఏముంది మహాపరాధం చేశాననీ? అంత చిన్న తప్పులు కూడా చెయ్యకుండా వున్నారా— ఈ మానవులు. నా స్థితిలో వున్న వాళ్ళంతా?— అయినా ఎందుకిప్పుడు నాకీ వితర్కం?” అని మళ్ళీ పూర్వ విశ్వాసానికి వచ్చి కాసేపు మౌనం వహించింది.

అంతలో మేడ మెట్లమీద నుండే “అత్తా, అత్తా” అంటూ పిలుపు వస్తోంది. “ఇదీ ఖరే పిల్ల! పిట్ట కొంచెం కూత ఘనమున్నూ! పిల్ల మాస్తే పదమూడేళ్ళయినా లేవు. అప్పుడే హైస్కూలు చదువు పూర్తికావస్తోంది.... ఎంతసేపూ సినిమా కబుర్లు, తెలుసు మించిన కబుర్లు చెబుతుంది. ఆ తార నీళ్ళ ప్రేమించిందనీ, వాడు దీని ప్రేమలో పడ్డాడనీ, అది అందులో బాగా నటించిందనీ, అతను మరొకదానిలో తప్పేశాడనీ ఏమిటో చెబుతుంది. ఎందుకు దీని కా కబుర్లన్నీ, ఎక్కడ సంపాదిస్తుందో ఏమిటో ఈ భోగట్టాలన్నీ. పైగా నేనత్తగారి పోలికనీ, కాసేపు చిన్నకోడలు పోలికనీ, ఇప్పటి వున్న నటీమణులందరికంటే వెయ్యిరెట్లు సరిగా సరిపోతానుట. బాగానే వుంది. అంతటితో పూరుకొంటే బాగానే వుంటుంది. నేను ఒప్పుకొంటే మా యిద్దరి ఫోటోలూ కలిపి సినిమా పత్రికల్లో తన ఉద్దేశంతోపాటు ప్రకటిస్తుందట. అల్లరి పైనా అంతా వుండాలి. పోనీ అది అన్నమాటే బాగుంది. నన్ను పెద్ద అత్తగార్ని చేసింది. అవును అది అన్న మాటే బాగుంది. ఒక్కసారి నాకు నలభైయేళ్ళు వచ్చేస్తే బ్రతికిపోతాను” అనుకొన్నది నాళ్ళ అప్రయత్నంగా చిరునవ్వు నవ్వుతూ ఊడిపోయిన చుట్టముడి మళ్ళీ ముడి వేసుకొంటూ. ★

# మరో గిరీశం

(17 వ పేజీ తరువాయి)

దొరకుతుందనుకోక! నాన్నకు కూడా తెలిసి పోయింది.

వే: నిజంగానే?

వి: ఎప్పే! అబద్ధంగా! (సీరియస్‌గా). నువ్వు పశువ్వు! నీలో మానవత్వం ఏ కోశానా లేదు. నీ ముఖం చూస్తే పంచ మహాపాతకాలూ అమాంతం చుట్టుకుంటాయి.

క: ఇదంతా నిజమేనా, బావా! (కామశాస్త్రి శరవేగంతో ప్రవేశిస్తారు. ఆయన చేతిలో కొన్ని వుత్తరాలూ, ఫ్రేం కట్టబడిన ఒక ఫోటో వుంటవి.)

కా: బావా లేదు! గీవా లేదు! ఏమోయ్ దొరా! త్వరగా అవతలకు నడూ!

వే: అనర్థమైంది మామయ్యా!

కా: ముందు అవతలకు నడిచి ఆ తర్వాత మాట్లాడు! నీ దెందో తెలుసా? రిటైర్డ్ డిప్యూటీ కామశాస్త్రి. నా కళ్ళముందు పుట్టిన నువ్వే నన్ను మోసగించాలని చూశావు కాని, నేను నీలాంటి ఎక్కమందిచేత మూడు చెరువుల నీళ్లు తాగించాను.

వే: బాగానే వుంది? వాట్ ఈజ్ ది మేటర్?

కా: ఈ వైదికపు కొంపలో యింగ్లీషెందుకోయ్! రేపు మిస్ మేరీ విన్సెంట్ కన్య వచ్చినప్పుడు మాట్లాడుదువుగాని లే! ఇదిగో! నువ్వూ ఆ దొంగసాని కలిసి తీయించుకున్న ఫోటో! ఇదిగో మీ ప్రేమలేఖలు! క్రేక్! క్రేక్!

వి: ఎక్స్‌క్యూజ్ మీ, బారిస్టర్! నీ అనుమతి లేకుండా నీ పిక్లు సోదా చేసినందుకు క్షమించు. త్వరగా అవతలకు నడుస్తావ్ కదూ?

కా: ఊ! త్వరగా! నువ్వు మరీ చిన్నాడివి కావు! బారిస్టరువు! లేవో, మాపో ప్రాక్టీసు పెట్టి ఓ [illegible] మరో [illegible] డబ్బూ సంపాదించవలసినవాడివి. అవసరంగా నా బంట్రోతులకు శ్రమ కల్గించకు.

క: నడవ్వయ్యా! అవతలకూ! పాపిష్టి వాడిలా అలా చూస్తావేం? నువ్వొక్క డో గిరీశాన్ని చంపి పుట్టినట్టున్నావే! ఊ! గెంటవే! గెంటవే!

[వేణు నిష్క్రమిస్తూండగా, మిగిలిన ముగ్గురూ నవ్వుతూండగా, తెర.] ★

Edited, Printed and Published by
NARLA VENKATESWAR RAO
at the "Indian Express" Press,
Old Madras Club Compound
"Clubhouse," Mount Road, Madras

# అడ్డుగోడలు

★

(10 వ పేజీ తరువాయి)

★

“అలా వున్నావేం కమలా?” ఉలిక్కిపడి ఇటు తిరిగింది. “నువ్వా!.... కూర్చో!.... అబ్బే! ఏంలేదు. ఎదురింటి శాంతకు నిన్న రాత్రి గుళ్ళో పెళ్ళైంది. స్నేహితులం కనక వెళ్ళి వచ్చాను. పాపం!...దాన్ని ముసలాడి కంటగట్టారు. ముడుతల తెర దిగింది. కొంచెం డబ్బుందట—అంతే. వాళ్ళమ్మ పేదది—ఏ పూట కా పూటే—ఏం చేస్తాం మరి—ఆ అమ్మాయిని తల్చుకుంటే గుండె చెరువై పోతోంది.

రమణ మాట్లాడలేదు. ఎవరో తెలియని శాంతమీద సానుభూతి వాక్యాలు పలికించలేదు. సంఘాన్ని నిందించలేదు. ఎందుకు? నువ్వూ—నేనూ సంఘంలో రిజిస్టర్డు మెంబర్లం కదూ? శాంతమీద సానుభూతి కన్నా కమల హృదయంలో ప్రజ్వరిల్లుతున్న యుద్ధమే ఆమె కన్నీటికి కారణం.

తన భవిష్యత్తు ఏమిటి? తెల్పేవరు [illegible]?

ఇవి.... అర్ధరాత్రి శీతకాలపు చలిలా కొరుక్కుతినే సమస్యలు. తన్ను పెరుక్కుని ఆదర్శం ఎక్కణ్ణుంచి వస్తుంది? ఆమె కలాంటి దశ పట్టుదని తనకు లేదు. అలాంటి శక్తి తనలో లేదు. ముందు వెనుక జలమయం.

“డబ్బు లేని వాళ్ళ గతింతే—అదేనా నువ్వాలోచించేది?” కమల ప్రశ్న సూటిగా తగిలింది. ఎన్నో అర్థాలు అందులో ప్రతిధ్వనించాయి.

“అ....ఎందుకవుతుంది? వాళ్ళకు సాయం చేసే బంధువు లెవరూ లేరేమో!”

“ఉన్నా సాయం చేయలేరు లే!”

“అత్తయ్య పిల్చింది గావాలు!”

“ఊ.... అరగంటైంది.” రమ [illegible] కాసేపు కూర్చుని కాలేజీకి వెళ్ళిపోయారు.

(సశేషం)